# తొలి అక్షరం

చైర్మెన్ & ఎడిటర్ పస్తం సైదులు

## తెలుగు దినపత్రిక

Epapper www.tholiaksharam.com

ఎడిటర్: పి.సైదులు   సంపుటి : 01   సంచిక - 210   పేజీలు - 6   శనివారం 22 జూన్ 2024



## విలేకరులు కావలెను

**తొలి అక్షరం తెలుగు దిన పత్రిక**

వినూత్నంగా వెలువడుతూ, విశేష ప్రజాధరణ పొందుతున్న తొలి అక్షరం తెలుగు దినపత్రికకు తెలంగాణ,ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల వ్యాప్తంగా అన్ని అసెంబ్లీ నియోజకవర్గాలలో విలేకరులు కావలెను.ఆసక్తి గల అభ్యర్థులు తమ బయోడేటాను tholiaksharam@gmail.comకి మెయిల్ చేయగలరు. సీనియర్లకు పాధ్రాన్యం, కొత్తవారికి కూడా అవకాశం,నియామకాలు జరుగుతున్నాయి వెంటనే సంప్రదించండి.




# ఏకకాలంలో రూ.2 లక్షల రుణమాఫీ

**●సీఎం రేవంత్ రెడ్డి**

**తొలి అక్షరం/హైదరాబాద్, జూన్ 21:**

వ్యవసాయం అంటే దండగ కాదు పండగ చేయటమే కాంగ్రెస్ విధానమని.. అందుకోసం రైతుకు పంట రుణమాఫీ చేసేందుకు తమ మంత్రివర్గం ఆమోదం తెలిపినట్టుగా సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. శుక్రవారం (జూన్ 21న) మంత్రివర్గ సమావేశం అనంతరం.. సీఎం రేవంత్ రెడ్డి మీడియాతో మాట్లాడారు.

### ఏకకాలంలో రుణమాఫీ..

అసెంబ్లీ ఎన్నికల సమయంలో వరంగల్‌లో కాంగ్రెస్ నాయకుడు రాహుల్ గాంధీ చేసిన రైతు డిక్లరేషన్‌కు అనుగుణంగా అన్నదాతలకు ఏక కాలంలో రూ.2 లక్షల రుణమాఫీ చేయనున్నట్టు రేవంత్ రెడ్డి ప్రకటించారు. కాగా, ఈ రుణమాఫీతో రాష్ట్రవ్యాప్తంగా మొత్తం 47 లక్షల మంది రైతులకు

వివరాలు 2లో



# సింగరేణి ప్రైవేటీకరణ ఉండదు : కిషన్ రెడ్డి

**తొలి అక్షరం/దిల్లీ, జూన్ 21 :** సింగరేణి ప్రైవేటీకరణ అనే ప్రశ్నే ఉత్పన్నం కాదని కేంద్ర బొగ్గు, గనులశాఖ మంత్రి జి.కిషన్ రెడ్డి భరోసా ఇచ్చారు. 2018 ఎన్నికల్లో లబ్ధి పొందడానికి కేసీఆర్ సింగరేణి ప్రైవేటీకరణ అంటూ విషప్రచారం చేశారు తప్ప, నిజం లేదన్నారు. దిల్లీలోని తన కార్యాలయంలో ఆయన బుధవారం వివిధ అ శాలపై మీడియాతో ఇష్టాగోష్ఠిగా మాట్లాడారు. దేశంలోని ఏ ప్రభుత్వరంగ బొగ్గు సంస్థనూ తాము ప్రైవేటీకరణ చేయబోమన్నారు. “బొగ్గు గనులను వేలం ద్వారానే కేటాయించాలని, నామినేషన్ పద్ధతిలో ఇవ్వడానికి వీల్లేదని సుప్రీం కోర్టు తీర్పు చెప్పింది. దానివల్లే కేంద్రం ఇప్పటివరకు తొమ్మిది రౌండ్ల వేలం నిర్వహించి.. 300 గనులను వేలం వేసింది. 21న పదో రౌండ్ వేలం హైదరాబాద్ లో ప్రారంభం కాబో తోంది. దీనివల్ల రాష్ట్ర ప్రభుత్వాలకే ఆదాయం వస్తుంది. బొగ్గు, గనుల వేలం కారణంగా ఒడిశా ప్రభుత్వానికి ఏటా రూ.36 వేల కోట్ల

వివరాలు 2లో



# మహిళా శక్తి క్యాంటీన్లు ప్రారంభం..

**తొలి అక్షరం/దిల్లీ, జూన్ 21:** రాష్ట్రంలో మహిళా సంఘాలను ఆర్థికంగా బలోపేతం చేసేందుకు మహిళా శక్తి క్యాంటీన్లను ఏర్పాటు చేయాలన్న సంచలన నిర్ణయం తీసుకుంది రేవంత్ రెడ్డి సర్కార్. ఈ నిర్ణయంపై ఇప్పటికే కసరత్తు పూర్తి చేసిన ప్రభుత్వం తెలంగాణ సచివాలయంలో రెండు మహిళా శక్తి క్యాంటీన్లను ప్రారంభించింది. పంచాయతీ రాజ్, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్కతో పాటు సీఎస్ శాంతికుమారి ఈ మహిళా శక్తి క్యాంటీన్లను ప్రారంభించారు. మహిళా శక్తి క్యాంటీన్లు ఒక బ్రాండ్‌గా ఎదగాలని, దేశానికే ఆదర్శంగా నిలవాలని మంత్రి సీతక్క, సీఎస్ శాంతి కుమారి ఆకాంక్షించారు.ప్రతి ఇంటి అమ్మచేతి వంటలా మహిళా శక్తి క్యాంటిన్లు నాణ్యతకు మారుపేరుగా నిలవాలని పల్లె రుచులు, ఇప్ప పువ్వు లడ్డులు, నన్నారి వంటి సాంప్రదాయ ఆహార పానీయాలను పట్టణాలకు పరిచయం చేయాలని అన్నారు. రానున్న రెండేళ్లలో రాష్ట్రంలో 151 మహిళా శక్తి క్యాంటిన్లు ఏర్పాటు చేయాలనే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సంకల్పం నెరవేర్చే దిశగా ముందుకు సాగుతున్నామన్నారు.

# కవిత కస్టడీ జులై 5 వరకు పొడగింపు



**తొలి అక్షరం/న్యూఢిల్లీ బ్యూరో,జూన్ 21 :** ఢిల్లీ లిక్కర్ స్కాంకు సంబంధించిన సిబిఐ కేసులో బిఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత జ్యుడీషియల్ కస్టడీని రౌస్ ఎవెన్యూ కోర్టు మరోసారి పొడగించింది.జూలై 5 వరకు కస్టడీని పొడగిస్తూ స్పెషల్ జడ్జి ఉత్తర్వులు వెలువరించారు. గతంలో విధించిన కస్టడీ ముగియడంతో శుక్రవారం కవితను వర్చువల్ పద్ధతిలో కోర్టు ముందు హాజరుపర్చారు. ఈ సందర్భంగా కవిత జ్యూడీషియల్ కస్టడీని పొడగించాలని సిబిఐ విజ్ఞప్తి చేసింది. ఈ విజ్ఞప్తిని పరిగణలోకి తీసుకున్న ధర్మాసనం, జులై 5 వరకు కస్టడీ పొడగిస్తు ఉత్తర్వులు విడుదల చేశారు.ఈ కేసులో ఏప్రిల్ 11 న కవితను సిబిఐ అరెస్ట్ చేసిన సంగతి తెలిసిందే. ఇటీవల కవిత పాత్రపై సిబిఐ చార్జ్ షీట్ దాఖలు చేయగా, ఈ చార్జ్‌షీట్‌ను పరిగణలోకి తీసుకునే అంశంపై విచారణను ట్రయల్ కోర్టు వాయిదా వేసింది. మరోవైపు ఇదే కేసులో కవితను ఇడి ఈ ఏడాది మార్చి 15న అరెస్ట్ చేసిన సంగతి తెలిసిందే. ఈ కేసులో కవిత రోల్ ను వివరిస్తు ఇడి చార్జ్ షీట్ దాఖలు చేసింది. దీన్ని పరిగణలోకి తీసుకున్న ధర్మాసనం, జులై 3 న విచారణ చేపట్టనున్నట్లు తెలిపింది. మరోవైపు కవిత దాఖలు చేసిన బెయిల్ పిటిషన్లపై విచారణ జరిపిన ఢిల్లీ హైకోర్టు తీర్పును రిజర్వ్ చేసింది.

# కేజ్రీవాల్‌కు షాక్..

**●బెయిల్‌పై స్టే విధించిన ఢిల్లీ హైకోర్టు**



**తొలి అక్షరం/న్యూఢిల్లీ,జూన్ 21 :** ఢిల్లీ మద్యం కేసులో అరెస్టయిన ఆమ్ ఆద్మీ పార్టీ అధినేత, హస్తిన ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్‌కు బెయిల్ లభించిన ఆనందం అంతలోనే ఆవిరయ్యింది. రౌజ్ అవెన్యూ కోర్టు ఇచ్చిన బెయిల్‌పై ఢిల్లీ హైకోర్టు స్టే విధించింది.కేజ్రీవాల్‌కు బెయిల్‌ను సవాల్ చేస్తూ ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) హైకోర్టులో పిటిషన్ దాఖలు చేసింది. ఈ పిటిషన్‌ని విచారించిన ఉన్నత న్యాయస్థానం.. కింది కోర్టు బెయిల్‌పై స్టే విధిస్తూ నిర్ణయం తీసుకుంది. అంతకు ముందు బెయిల్ మంజూరు కావడంతో కేజ్రీ వాల్ శుక్రవారం సాయంత్రం జైలు నుంచి విడుదలవుతారని భావిం చారు.కానీ, అంతలోనే హైకోర్టులో ఆయనకు ఎదురుదెబ్బ తగిలింది.

# అప్పుడు సింగరేణి గనుల వేలం వద్దని.. ఇప్పుడు ఎందుకు మద్దతిచ్చారు.. రేవంత్‌రెడ్డిని నిలదీసిన కేటీఆర్

**తొలి అక్షరం/హైదరాబాద్, జూన్ 21:**

సింగరేణి గనుల వేలం విషయంలో సీఎం రేవంత్ రెడ్డి తీరును బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఎండగట్టారు. రేవంత్ రెడ్డి 2021లో పీసీసీ ప్రెసిడెంట్‌గా, ఎంపీగా ఉన్నప్పుడు బొగ్గు గనుల వేలాన్ని నిలిపివేయాలని, 4 బొగ్గు బ్లాకులను సింగరేణి కాలరీస్‌కు బదిలీ చేయాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేసిన విషయాన్ని గుర్తు చేశారు.గతంలో పెద్ద ఎత్తున వ్యతిరేకించిన మీరు, కాంగ్రెస్ పార్టీ.. ఇప్పుడు తెలంగాణ ప్రజలను పూర్తిగా నిరుత్సాహపరిచేలా వేలంలో పాల్గొనేందుకు ఉప ముఖ్యమంత్రిని ఎందుకు పంపిం చారని నిలదీశారు. ఈ మార్పునకు దారి తీసిన కారణా లను వివరించగలరా? అని ప్రశ్నించారు. బొగ్గు క్షేత్రాలను వేలం వేయడం ద్వారా పెట్టుబడుల ఉపసంహరణ ముసు గులో సింగరేణిని చివరకు ప్రైవేటీకరించేందుకు మార్గం సుగమం



అవుతుందని మీరు అంగీకరించలేదా అని అడి గారు. ఎన్డీయే ప్రభుత్వం గుజరాత్, ఒడిశాలోని పీఎస్ యూలను గనుల ప్రత్యక్ష కేటాయింపులపై మీ ప్రభుత్వం ఎందుకు ప్రశ్నించడం లేదని నిలదీశారు. తెలంగాణ పీఎస్‌యూకి అదే చికిత్స ఎందుకు ఇవ్వడం లేదన్నారు.

# చెన్నూర్ మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్ అరెస్టు....

**- మంచిర్యాల జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్ మరోసారి వార్తల్లో నిలిచారు**

**తొలి అక్షరం/హైదరాబాద్,జూన్ 21:** హైదరాబాద్‌లో బీఆర్ఎస్ ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్ రెడ్డి ఇంటి దగ్గర బాల్క సుమన్ నేతృత్వంలో ఆందోళన నిర్వహించారు. ఆ క్రమంలో పోచారం ఇంట్లోకి బీఆర్ఎస్ నేతలు వెళ్లేందుకు ప్రయ త్నించగా పోలీసులు అడ్డుకున్నారు. దీంతో బాల్క సుమన్ పోలీసులతో వాగ్వాదానికి దిగారు. ఆ క్రమంలో పోలీ సులు బీఆర్ఎస్ నేతలను అడ్డుకోగా ఆ ప్రాంతంలో ఉద్రిక్త పరిస్థితి చోటుచేసు కుంది. ఎంత సేపటికీ



వినకపోవడంతో బాల్క సుమన్ సహా పలువురు బీఆర్ఎస్ నేతలను పోలీసులు అరెస్ట్ చేశారు.అయితే ఈరోజు పోచారం శ్రీనివాస్ రెడ్డి కాంగ్రెస్‌లో చేరుతున్నారని సమాచారం తెలుసుకుని ఆయన ఇంటి వద్దకు చేరుకుని బాల్క సుమన్ నేతృత్వంలో ఆందోళన చేపట్టారు. అప్పటికే పోచారం సీఎం రేవంత్ రెడ్డి ఇంటికి చేరుకుని కాంగ్రెస్ పార్టీ కండువా కప్పుకున్నారు. అయితే ఈసారి ప్రకటించ నున్న మంత్రివర్గంలోపోచారానికిమంత్రి పదవి ఇవ్వనున్నట్లు తెలుస్తోంది.

---

## ఎమ్మెల్యే భార్య ఆత్మహత్య..



**తొలి అక్షరం/హైదరాబాద్, జూన్ 21:** చొప్పదండి కాంగ్రెస్ ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం భార్య రూపాదేవి ఆత్మహత్యకు పాల్పడ్డారు. అల్వాల్ పంచశీల కాలనీలోని ఇంట్లో గురువారం రాత్రి ఉరేసుకొని బలవన్మరణానికి పాల్పడ్డారు. కుటుంబ సభ్యుల సమాచారం మేరకు పోలీసులు ఘటనాస్థలానికి చేరుకుని పరిశీలించారు. కేసు నమోదు చేసుకొని ఆత్మహత్యకు గల కారణాలపై విచారణ చేపట్టారు. 12 ఏళ్ళ క్రితం రూపదేవిని మేడిపల్లి సత్యం ప్రేమ వివాహం చేసుకున్నారు. రూపాదేవి మేడ్చల్ మునిరాబాద్‌లోని ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యాయురాలిగా పనిచేస్తున్నారు. కొంపల్లిలోని సంవత్సర కాలంగా పేట్ బషీరాబాద్‌లోని దవేరియా విల్లాస్‌లో సత్యం దంపతులు నివాసం ఉండేవారు. నెల రోజులు క్రితమే అల్వాల్‌లోని పంచశీల కాలనీ రోడ్ నంబర్ 12 కి మారారు. సత్యం, రూపాదేవి దంపతులకు కుమారుడు యోజిత్ (11 ) , కుమార్తె రిషిక శ్రీ (9) ఉన్నారు. గత కొంతకాలంగా ఎమ్మెల్యే దంపతుల మధ్య విభేదాలు ఉన్నట్లు సమాచారం. భార్య మృతిని తట్టుకోలేక హాస్పిటల్లో సత్యం కూడా స్పృహ తప్పి పడిపోయారు. మంత్రి పొన్నం ప్రభాకర్ సత్యంను పరామర్శించారు. రూపాదేవి మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం గాంధీ ఆసుపత్రికి తరలించనున్నారు.

## కాంగ్రెస్‌లోకి మాజీ స్పీకర్..!



**తొలి అక్షరం/హైదరాబాద్, జూన్ 21 :** బాన్సువాడ బీఆర్ఎస్ ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్ రెడ్డి ఇంటికి సీఎం రేవంత్ రెడ్డి వెళ్లారు. పోచారాన్ని కాంగ్రెస్ పార్టీలోకి సీఎం రేవంత్ రెడ్డి ఆహ్వానించారు. సీఎం రేవంత్ రెడ్డితో పాటు మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి ఉన్నారు. వీరిద్దరు పోచారంతో భేటీ అయ్యారు. ఆయన కాసేపట్లో కాంగ్రెస్ పార్టీలో చేరనున్నట్లు తెలుస్తోంది.

## ఆయుధాల డంప్ స్వాదీనం




**తొలి అక్షరం/చర్ల, జూన్ 21 :** చర్ల మండల సరిహద్దు ఒడిశా–ఆంధ్రప్రదేశ్ సరిహద్దు బెజంగివాడ రిజర్వ్ ఫారెస్టులో ఒక పర్వత కుహూరంలో మావోయిస్టులు దాచిన ఆయుధాల డంప్ ను శుక్రవారం భద్రతా బలగాలు స్వాదీనం చేసుకున్నారు. దూలగండి గ్రామ సమీపంలో మావోయిస్టుల డంప్ నుంచి ఎస్బిఎంఎల్ గన్స్, బారేల్, ఎలక్ట్రిక్ డిటోనేటర్స్, జిలెటిన్ స్టిక్స్, డైరెక్షనల్ మైన్, సోలార్ ప్లేట్, వైర్, ఎల్పీజి సిలిండర్స్, స్విచులు, మెడిసిన్స్ భద్రతా బలగాలు స్వాదీనం చేసుకున్నారు.

## జయశంకర్ త్యాగాలు మరువలేనివి: చదువు అన్నారెడ్డి

**తొలి అక్షరం/మొగుళ్ళపల్లి, జూన్ 21 :** తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర ఏర్పాటు కోసం తన జీవితాన్ని అర్పించిన సిద్ధాంతకర్త ప్రొఫెసర్ జయశంకర్ అని సర్పంచ్ ల ఫోరం మండల మాజీ అధ్యక్షుడు ముల్కలపల్లి గ్రామ తాజా మాజీ సర్పంచ్ చదువు అన్నారెడ్డి అన్నారు. నేడు జయశంకర్ వర్ధంతి సందర్భంగా ఆయన సేవలను స్మరించుకున్నారు. 'పదేళ్లపాటు కొనసాగిన బీఆర్ఎస్ ప్రగతి పాలనలో జయశంకర్ స్ఫూర్తి ఇమిడి ఉందని, అదే స్ఫూర్తిని కొనసాగిస్తూ..నేటి రాష్ట్ర ప్రభుత్వం తెలంగాణ ఆత్మ గౌరవాన్ని మరింతగా ఇనుమడింపజేసే దిశగా పాలన అందించినసాడే ఆయనకు మనం ఘన నివాళి అర్పించినవారమవుతామని తెలిపారు.



## ఏకకాలంలో రూ.2 లక్షల రుణమాఫీ : సీఎం రేవంత్ రెడ్డి

(మొదటి పేజీ తరువాయి)

లబ్ధి చేకూరనుందని.. తాము నిర్ణయించుకున్న తుది గడువు (ఆగస్టు 15వ తేదీ)లోపు రుణమాఫీ చేస్తామని రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు.

**రుణమాఫీ కటాఫ్ తేదీ..**

బీఆర్ఎస్ ప్రభుత్వం 2014లో మొదటిసారి రూ.16 వేల కోట్లు, 2018లో రెండో సారి రూ.12వేల కోట్లు రుణమాఫీ చేసిందని రేవంత్ రెడ్డి వివరించారు. అయితే అప్పటి సర్కార్ 2018 డిసెంబరు 11 కటాఫ్ తేదీగా నిర్ణయించిందని తెలిపిన రేవంత్ రెడ్డి.. తన ప్రభుత్వం 2018 డిసెంబర్ 12 నుంచి మొదలు పెట్టి 2023 డిసెంబరు 9 వరకు కటాఫ్ తేదీగా నిర్ణయించినట్లు పేర్కొన్నారు. ఈ ఐదేళ్ల కాలంలో రాష్ట్రంలోని రైతులు తీసుకున్న రూ.2లక్షల మేర రుణాలను ఏకకాలంలో మాఫీ చేయాలని నిర్ణయం తీసుకున్నామని రేవంత్ రెడ్డి ప్రకటించారు.

**రైతు భరోసాకు మరింత సమయం..**

ఇదిలా ఉంటే.. రైతు భరోసా పథకం అమలుపై రేవంత్ రెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు. రైతు భరోసా పథకంపై మంత్రివర్గ ఉపసంఘం వేశామని ముఖ్యమంత్రి తెలిపారు. జులై 15లోపు ఉపసంఘం నివేదిక ఇస్తుందని.. ఆ రిపోర్ట్ ఆధారంగానే రైతు భరోసా విధివిధానాలు ఖరారు చేస్తామన్నారు. కేవలం కేబినెట్? భేటీలో చర్చించి నిర్ణయం తీసుకోకుండా.. ఆసెంబ్లీలో చర్చించి.. అందరి దగ్గరి నుంచి ప్రతిపాదనలు తీసుకున్న తర్వాతే తుది నిర్ణయానికి వస్తామని వివరించారు.

## పేద బ్రాహ్మణ కుటుంబాలను ఆదుకోవాలి


**- వివేకానంద స్కీం ద్వారా మంజూరైన ఋణాలను వెంటనే విడుదల చేయాలి**

**- ఎమ్మెల్యేలు నాయిని రాజేందర్ రెడ్డి,కెఆర్ నాగరాజు కు వినతిపత్రం అందజేసిన**

**- రాష్ట్ర కార్యనిర్వాహక అధ్యక్షులు మోత్కూరి రాము**



**తొలి అక్షరం/రాష్ట్ర ప్రతినిధి (సైదులు),జూన్21:** వివేకానంద స్కీం ద్వారా మంజూరైన ఋణాలను వెంటనే విడుదల చేసి పేద బ్రాహ్మణ కుటుంబాలను ఆదుకోవాలని తెలంగాణ బ్రాహ్మణ సేవా సంఘ సమాఖ్య రాష్ట్ర కార్యనిర్వాహక అధ్యక్షులు మోత్కూరి రాము అన్నారు.శుక్రవారం వరంగల్ ఉమ్మడి జిల్లా అధ్యక్షులు ఉదయమర్రి కృష్ణమూర్తి, గ్రేటర్ వరంగల్ కోషాధికారి,హుజురాబాద్ నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ జనరల్ సెక్రటరీ విష్ణుదాసు వంశీధర్ రావు లతో కలిసి రాష్ట్ర కార్యనిర్వాహక అధ్యక్షులు మోత్కూరి రాము ఎమ్మెల్యేలు నాయిని రాజేందర్ రెడ్డి,కెఆర్ నాగరాజు ను మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతరం పేద బ్రాహ్మణ కుటుంబాల సమస్యలు పరిష్కరించాలని వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా రాష్ట్ర కార్యనిర్వాహక అధ్యక్షులు మోత్కూరి రాము మాట్లాడుతూ..రాష్ట్ర ప్రభుత్వం బ్రాహ్మణ పేద విధ్యార్థుల కోసం పేద బ్రాహ్మణుల కుటుంబాల కోసం ప్రారంబించిన వివేకానంద స్కీం ద్వారా ఇతర దేశాలలో ఉన్నత విధ్యకోసం వెళ్ళిన వారి కోసం మంజూరు చేసిన ఋణాలను అదేవిధంగా పేద బ్రాహ్మణుల వ్యాపారనిమిత్తం మంజూరు చేసిన ఋణాలను వెంటనే విడుదల చేసి ఆ కుటుంబాలను ఆదుకోవాలని వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసన సభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి,వర్ధన్నపేట శాసనసభ్యులు కెఆర్ నాగరాజు లను కలిసి వారిని సన్మనిచినట్లు తెలిపారు.సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యేలు విషయాన్ని ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకువెళ్లి పేద బ్రాహ్మణ కుటుంబాల సమస్య పరిష్కారానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు. సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యేలకు తెలంగాణ బ్రాహ్మణ సేవా సంఘ సమాఖ్య రాష్ట్ర కమిటీ పక్షాణ కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వరంగల్ ఉమ్మడి జిల్లా అధ్యక్షులు ఉదయమర్రి కృష్ణమూర్తి,గ్రేటర్ వరంగల్ కోషాధికారి హుజురాబాద్ నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ జనరల్ సెక్రటరీ విష్ణుదాసు,వంశీధర్ రావు తదితరులు పాల్గొన్నారు.



## రైస్ మిల్లింగ్ పరిశ్రమలు అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించుకోవాలి



**తొలి అక్షరం/హైదరాబాద్,జూన్ 21:** రైస్ మిల్లింగ్ పరిశ్రమలో దేశంలోనే నంబర్ వన్ రైస్ మిల్లింగ్ పరిశ్రమగా ఎదగాలంటే అత్యాధునిక సాంకేతికత, యంత్రాలను అందిపుచ్చుకోవాలని పౌర సరఫరాలు, నీటి పారుదల శాఖ మంత్రి కెప్టెన్ ఎన్ ఉత్తమ్ కుమార్ రెడ్డి కోరారు.శుక్రవారం హైటెక్స్ ఎగ్జిబిషన్ సెంటర్‌లో 16వ అంతర్జాతీయ రైస్ అండ్ గ్రెయిన్స్ టెక్ ఎక్స్‌పో 2024ను ప్రారంభించిన ఉత్తమ్ కుమార్ రెడ్డి రైస్ మిల్లింగ్ మరియు నాణ్యమైన బియ్యం ఉత్పత్తిలో తెలంగాణను నంబర్ వన్ రాష్ట్రంగా మార్చడానికి రైస్ మిల్లర్లకు పూర్తి మద్దతు ఇస్తామని హామీ ఇచ్చారు. రైస్ మిల్లింగ్ పరిశ్రమను ప్రోత్సహించడానికి ప్రభుత్వ వ్యూహాన్ని ఆయన వివరించారు, మెరుగైన ఇంధన సామర్థ్యం మరియు అధిక–నాణ్యత గల బియ్యం ఉత్పత్తి కోసం సాంకేతికత అప్‌గ్రేడ్‌లపై దృష్టి సారించారు.పౌర సరఫరాల శాఖ మంత్రి కోదాడ, హుజూర్‌నగర్‌లకు ఆరు సార్లు ఎమ్మెల్యేగా, ఒకసారి నల్గొండ నుంచి ఎంపీగా ప్రాతినిధ్యం వహించిన రైస్‌మిల్లింగ్ సంఘంతో తనకున్న లోతైన అనుబంధాన్ని నొక్కి చెప్పారు. "మీ సమస్యలు నాకు తెలుసు," వాటిని పరిష్కరించేందుకు కృషి చేస్తానని అన్నారు తెలంగాణలోని గ్రామీణ ప్రాంతాల్లో రైస్ మిల్లింగ్‌ను ప్రధాన పరిశ్రమగా గుర్తించి, 2–3 లక్షల మంది నైపుణ్యం, నైపుణ్యం లేని కార్మికులకు ఉపాధి కల్పిస్తున్నామని, వారి సమస్యల పరిష్కారంలో ప్రభుత్వ ప్రోత్సాహం, పారదర్శకత ఉంటుందని హామీ ఇచ్చారు.రైస్ మిల్లులు అధునాతన సాంకేతిక పరిజ్ఞానాన్ని అవలంబించడంలో ఈ ఎక్స్‌పో యొక్క ప్రాముఖ్యతను ఆయన హైలైట్ చేశారు. "మెరుగైన సాంకేతికత మరియు తక్కువ శక్తి వినియోగంతో ఉత్పత్తి చేయబడిన బియ్యం నాణ్యతను గణనీయంగా మెరుగుపరచవచ్చు" అని ఆయన పేర్కొన్నారు. హుజూర్‌నగర్, కోదాడ, మిర్యాలగూడ, సూర్యాపేట వంటి కీలక రైస్ మిల్లింగ్ కేంద్రాలతో తనకున్న సుదీర్ఘ అనుబంధాన్ని గుర్తు చేసుకుంటూ, ప్రజా ప్రతినిధిగా, మంత్రిగా తన కర్తవ్యాన్ని పునరుద్ఘాటించారు. మిల్లింగ్ ఛార్జీలు, రవాణా ఛార్జీలు వంటి సమస్యలను చురుగ్గా పరిష్కరిస్తామని, వాటాదారులందరికీ న్యాయం జరిగేలా చూస్తామని ఆయన హామీ ఇచ్చారు. కస్టమ్ మిల్లింగ్ రైస్ మరియు వరి కేటాయింపులను ప్రస్తావిస్తూ, ప్రభుత్వం సూచించిన వ్యవస్థలకు కట్టుబడి ఉండాలని ఆయన కోరారు. తెలంగాణలో ఉత్పత్తి చేసే వరి వంగడాలకు కేంద్ర ప్రభుత్వం నుంచి ఎగుమతి అనుమతులు పొందేందుకు మిల్లర్లకు అండగా ఉంటామని హామీ ఇచ్చారు. వినియోగదారులకు సరసమైన ధరలకు బియ్యం అందేలా చేయడంలో రైతులకు మరియు మిల్లర్లకు ప్రయోజనం చేకూర్చడంలో ప్రభుత్వ పాత్రను ఆయన ఎత్తిచూపారు.దాన్యం సేకరణలో తెలంగాణ రెండో స్థానంలో ఉందన్నారు. ఇది 141 లక్షల టన్నుల వరి సేకరణకు సహకరించింది. తదుపరి వానకాలం సందర్భంగా సుమారు 1.7 కోట్ల టన్నుల అపూర్వమైన ఉత్పత్తితో 'రైస్ బౌల్ ఆఫ్ ఇండియా'గా తెలంగాణ తన బిరుదును నిలుపుకునే అవకాశం ఉంది. గత వానకాలం నాటి 1.48 కోట్ల టన్నుల నుంచి తెలంగాణ దాదాపు 22 లక్షల టన్నులకు చేరుకుందని అంచనా. రైస్ మిల్లింగ్ కెపాసిటీలో తెలంగాణ ఇప్పటికే మొదటి స్థానంలో ఉంది.రైస్ మిల్లింగ్ పరిశ్రమను లాభదాయకంగా మరియు ఆర్థిక వ్యవస్థకు, రైతులకు మరియు వినియోగదారులకు ప్రయోజనకరంగా మార్చడానికి తెలంగాణ ప్రభుత్వం అంకితభావంతో ఉందని ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు.అయితే నిబంధనలను ఉల్లంఘించి ప్రజాపంపిణీ వ్యవస్థ (పీడీఎస్) బియ్యాన్ని దారి మళ్లించడంపై రైస్ మిల్లర్లను హెచ్చరించారు. అధిక ధరలకు ఎగుమతి చేసేందుకు కొందరు మిల్లర్లు పీడీఎస్ బియ్యాన్ని పాలిష్ చేసి రీసైక్లింగ్ చేస్తున్నారన్నారు. ప్రజారోగ్యం కోసం పీడీఎస్ బియ్యాన్ని వినియోగించడం ప్రాధాన్యతను నొక్కి చెబుతూ, పీడీఎస్ ద్వారా సన్న బియ్యం పంపిణీని ప్రారంభించేందుకు ప్రభుత్వం చేపట్టిన చొరవను ఆయన ప్రకటించారు. కిలో రూ.40కి బియ్యాన్ని కొనుగోలు చేసి పేదలకు ఉచితంగా అందజేస్తున్నామని, ఈ బియ్యాన్ని పక్కదారి పట్టించవద్దని హెచ్చరించారు.90–95% రైస్ మిల్లర్లు నిబంధనలను పాటిస్తున్నప్పటికీ, కొంతమంది ఉల్లంఘిస్తున్నారని ఆయన అంగీకరించారు. తెలంగాణలోని కాంగ్రెస్ ప్రభుత్వ ఉద్దేశం 100% పీడీఎస్ బియ్యాన్ని వినియోగించడమేనన్నారు.చట్టానికి ఎవరూ అతీతులు కాదని, నిబంధనలు, మార్గదర్శకాలకు కట్టుబడి ఉండాలనే విషయాన్ని ఉత్తమ్ కుమార్ రెడ్డి పునరుద్ఘాటించారు. "పరిశ్రమ మరియు ప్రభుత్వ శ్రేయస్సు కోసం ప్రతి ఒక్కరూ నిబంధనలను పాటించడం చాలా కీలకం," అని అతను పేర్కొన్నాడు, ఉల్లంఘించినవారిని విడిచిపెట్టకుండా ఉండేలా చూసుకున్నాడు. వరి ఉత్పత్తి, రైస్ మిల్లింగ్ సామర్థ్యంలో తెలంగాణను ప్రథమ స్థానంలో నిలిపేందుకు ప్రభుత్వ సహకారం ఉంటుందని హామీ ఇస్తూ పరిశ్రమల సమస్యలను తమ సంఘాల ద్వారా తెలియజేయాలని కోరారు.

## సింగరేణి ప్రైవేటీకరణ ఉండదు : కిషన్ రెడ్డి

(మొదటి పేజీ తరువాయి)

ఆదాయం వస్తోంది.ఈసారి వేలంలో పాల్గొననున్న సింగరేణి బొగ్గు గనులను తనకు ఇష్టం వచ్చిన వారికి ఇచ్చు కోవడానికే మాజీ ముఖ్య మంత్రి కేసీఆర్ వేలాన్ని వ్యతిరేకించారు. అందుకే వేలంలో పాల్గొనవద్దని సింగరేణిని ఆదేశించారు. అయితే ఈసారి సింగరేణి ద్వారా వేలంలో పాల్గొంటామని తెలంగాణ ఉపముఖ్య మంత్రి మల్లు భట్టి విక్రమార్క మా శాఖ పూర్వ మంత్రి ప్రహ్లాద్ జోషీకి చెప్పారు. దానివల్ల రాష్ట్ర ఖజానాకు ఆదాయం వస్తుంది.సింగరేణికి సాయం విషయంలో కేంద్రం నిర్లక్ష్యం చేయబోదు. ఆ సంస్థలో రాష్ట్ర ప్రభుత్వానికి 51%, కేంద్రానికి 49% వాటా ఉంది కనుక.. రోజువారీ పరిపాలనాధికారాలన్నీ తెలంగాణ ప్రభుత్వం చేతుల్లోనే ఉంటాయి. ఎండీని వాళ్లే నియమిస్తారు. కేంద్ర జోక్యం 1% కూడా ఉండదు. సింగరేణిని కేంద్ర ప్రభుత్వం ప్రైటీకరిస్తోందని కేసీఆర్ ఇదివరకు అసత్యాలు ప్రచారం చేశారు. మెజార్టీ వాటా రాష్ట్ర ప్రభుత్వం చేతుల్లో ఉన్నప్పుడు కేంద్రం దాన్ని ఎలా ప్రైవేటీకరించగలుగుతుంది? దేశంలోని 12 ప్రభుత్వ రంగ సంస్థల్లో దేన్నీ ప్రైవేటీకరించిన దాఖలా లేదు. సింగరేణి ప్రైవేటీకరణ జరగదని 100% భరోసా ఇస్తున్నాను అని తెలిపారు.

# ఘనంగా ఆచార్య జయశంకర్ సార్ వర్ధంతి



**తొలి అక్షరం/శేరిలింగంపల్లి,జూన్21:** ప్రొఫెసర్ జయశంకర్ సార్ సేవలు మరువలేనివని శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్, అంటు మహనీయుని వర్ధంతి ని పురస్కరించుకొని శేరిలింగంపల్లి డివిజన్ లోగల జయశంకర్ సర్కిల్ లో కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ ఆధ్వర్యంలో స్థానిక నాయకులతో కలిసి ప్రొఫెసర్ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ...తెలంగాణ ఉద్యమ నిర్మాణంలో తెలంగాణ తొలి ముఖ్యమంత్రివర్యులు,బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ కి వెన్నంటి ఉండి,రాష్ట్రసాధనలో భాగస్వాములయ్యారని చెప్పారు.తెలంగాణ సాధనే ఊపిరిగా శ్వాస ఉన్నంతవరకు ఉద్యమించారని కొనియాడారు. ప్రొఫెసర్ జయశంకర్ అడుగు జాడల్లో ప్రతి ఒక్కరూ నడవాలని కోరారు.ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు వీరేశం గౌడ్, మాజీ కౌన్సిలర్లు రవీందర్ రావు,మోహన్ గౌడ్, సీనియర్ నాయకులు కొండల్ రెడ్డి,శ్రీనివాస్ రాజ్,కృష్ణ రెడ్డి,భేరి రామ్ చందర్ యాదవ్,వార్డ్ మెంబర్ శ్రీకళ, వార్డ్ మెంబర్ రాంబాబు,సీనియర్ నాయకులు గోవింద్ చారీ,పద్మా రావు,గోపాల్ యాదవ్,కొయ్యాడ లక్ష్మణ్ యాదవ్,రాజ్ కుమార్,యాదగిరి,రమేష్,మహేందర్, నయీమ్, వెంకట్ రెడ్డి,సుభాష్, శేఖర్, నర్సింహా, సత్యనారాయణ, అజీమ్,రహీమ్,రవికిరణ్,లవ కుమార్,సత్యనారాయణ మూర్తి,రంజిత్,నటరాజ్, యాదగిరి,కుటుంబ రావు, జమ్మయ్య,తుకారామ్, మహేష్ చారీ,శ్రీనివాస్, అలీం, దానయ్య,శ్రీనివాస్, మహిళా నాయకురాళ్లు భాగ్య లక్ష్మి, సౌజన్య, కుమారి, సుధారాణి,కళ్యాణి,రోజా రాణి, శశికళ,రమాదేవి, సుజాత, స్వరూప, సుజాత, జయమ్మ, రాములమ్మ, ముంతాజ్ బేగం,దివ్య,నిరూప తదితరులు పాల్గొన్నారు.

## ప్రైవేట్ విద్యాసంస్థల్లో ఫీజుల దోపిడిని అరికట్టాలి

**- తీన్మార్ మల్లన్న టీం మండల కో కన్వీనర్ సాయి**



**తొలి అక్షరం/నర్సింహులపేట, జూన్21:** ప్రైవేటు విద్యాసంస్థల్లో అధిక ఫీజుల పేరుతో తల్లిదం డ్రుల నుంచి విచ్చలవిడిగా ఫీజులు వసూలు చేస్తున్న విద్యాసంస్థలపై, విద్యాశాఖ అధికారులు తక్షణమే చర్యలు తీసుకొని అట్టి విద్యాసంస్థల గుర్తింపును రద్దు చేయాలని కోరు తున్నాం. అలాగే విద్య హక్కు చట్టం 2009 ని పగడ్బందీగా అమలుచేసి పేద, మధ్యతరగతి విద్యార్థులకు మెరు గైన విద్య అందేలా అధికారులు చర్యలు చేపట్టాలని, ప్రైవేట్ విద్యాసంస్థల్లో పేద పిల్లలకు 25శాతం సీట్లు కేటాయించాలని తీన్మార్ మల్లన్న టీం మండల కో కన్వీనర్ సాయి అన్నారు.

## జీవితంలో యోగ చేయడం అలవాటు చేసుకోవాలి

**- పంచాయతీ కార్యదర్శి మేకల పావని**

**తొలి అక్షరం/తిరుమలాయపాలెం,జూన్21:** ప్రతి ఒక్కరు జీవితంలో యోగ చేయడం అలవాటు చేసుకోవాలని కాకరవాయి గ్రామపంచాయతీ కార్యదర్శి మేకల పావని తెలిపారు. శుక్రవారం మండల పరిధిలోని కాకరవాయి గ్రామ పంచాయతీ కార్యాలయం నందు అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా యోగ కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ..యోగ అంటే కేవలం వ్యాయామం మాత్రమే కాదని ఇది మన శరీరంలో ఒత్తిడి ఆందోళన నీరసాన్ని తగ్గించడానికి ఎంతో సహాయ పడుతుందని యోగ ఉపయోగాలను తెలిపారు.ఈ కార్యక్రమాల్లో షేక్ బషీర్,మోరపాక నాగయ్య, కొలిశెట్టి బిక్షం,కుమ్మరి మల్లయ్య,మండల గోపయ్య, చింతల సోమయ్య,గూడూరు వీరస్వామి తదితరులు పాల్గొన్నారు.



# ఘనముగా ఆచార్య శ్రీ జయశంకర్ వర్ధంతి

**- నివాళులర్పించిన మండల కాంగ్రెస్ నాయకులు**



**తొలి అక్షరం/పెద్దవంగర,జూన్21:** పాలకుర్తి నియోజకవర్గం ఎమ్మెల్యే యశస్విని ఝాన్సీ రెడ్డి ఆదేశాలమేరకు మండల పార్టీ అధ్యక్షులు ముద్దసాని సురేష్ ఆధ్వర్యంలో ప్రొఫెసర్ జయశంకర్ వర్ధంతి సందర్బంగా మండల కేంద్రంలోని జయశంకర్ సార్ విగ్రహానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించిన మండల కాంగ్రెస్ నాయకులు.ఈ సందర్బంగా మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ముద్దసాని సురేష్ మాట్లాడుతూ...కొత్తపల్లి జయశంకర్ ప్రొఫెసర్ జయశంకర్ అని ప్రసిద్ధి చెందారు.భారతీయ విద్యావేత్త సామాజిక కార్యకర్త తెలంగాణ ఉద్యమానికి ప్రముఖ సిద్ధాంతకర్త.అతను 1952 నుండి ప్రత్యేక రాష్ట్రం కోసం పోరాడాడు.నదీజలాల అసమాన పంపిణీ ప్రత్యేక తెలంగాణా ఉద్యమానికి మూలకారణమని అతను తరచుగా పేర్కొన్నాడు. అతను కాకతీయ విశ్వవిద్యాలయం మాజీ వైస్-ఛాన్సలర్ ప్రత్యేక తెలంగాణ ఉద్యమంలో కార్యకర్త,ప్రొఫెసర్ జయశంకర్ గౌరవార్థం జ్ఞాపకార్థం పేరు పెట్టబడిన ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ విశ్వవిద్యాలయం ఆచార్య ఎన్.జి రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం నుండి విడిపోయిన సందర్భంలో తెలంగాణ రాష్ట్రానికి చెందిన ఏకైక వ్యవసాయ విశ్వవిద్యాలయం అని అదేవిధంగా జయశంకర్ ఉద్యమ సూరీడు,తెలంగాణ రాష్ట్ర సిద్ధాంతకర్త,మరి దశ ఉద్యమ స్ఫూర్తి ప్రదాత, ఉద్యమ గురువు నెలకొరిగి 13 యేండ్లు ఇంతటి మహనీయుడు కి ఇవే మా ఘన నివాళులు అర్పిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ ఎర్ర సబితా,వెంకన్న, మండల ప్రధాన కార్యదర్శి పొడిశెట్టి సైదులు,ఒరిగంటి సతీష్,బిసి సెల్ అధ్యక్షులు దాసరి శ్రీనివాస్,పాలకుర్తి దేవస్థానం డైరెక్టర్ పన్నీరు వేణు,యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి ఆవుల మహేష్,అనపురం శ్రీనివాస్, అనపురం వినోద్,రాంబాబు,పవన్ తదితరులు పాల్గొన్నారు.

# ఐటి, ఐటిఈఎస్ కంపెనీలతో ట్రాఫిక్ డీకంజషన్ వ్యూహాలపై క్లస్టర్ సమావేశం

**తొలి అక్షరం/శేరిలింగంపల్లి,జూన్21:** సొసైటీ ఫర్ సైబరాబాద్ సెక్యూరిటీ కౌన్సిల్ (ఎస్సిఎస్సి),సైబరాబాద్ ట్రాఫిక్ పోలీసుల సహకారంతో గచ్చిబౌలిలోని ఫీనిక్స్ ఇన్ఫోసిటీ ప్రాంతంలో రాయదుర్గంలోని సత్వ నాలెడ్జ్ సిటీలో ఐటి/ఐటిఇఎస్ కంపెనీలతో క్లస్టర్ సమావేశాన్ని నిర్వహించింది.ఈ సమావేశాలకు డి.జోయల్ డెవిస్,ఐపిఎస్,జెటి సిపి ట్రాఫిక్ సైబరాబాద్,రద్దీగా ఉండే ఐటీ కారిడార్‌లో ట్రాఫిక్ రద్దీని తగ్గించడానికి సమర్థవంతమైన వ్యూహాలపై చర్చించడమే ఈ సమావేశం యొక్క ప్రాథమిక ఎజెండా సమావేశంలో డిజోయెల్ డేవిస్,ఐపిఎస్,జెటి సిపి ట్రాఫిక్, సైబరాబాద్ రమేష్ కాజా,జనరల్ సెక్రటరీ,ఎస్సిఎస్సి, సైబరాబాద్ ట్రాఫిక్ పోలీస్ ఎస్సిఎస్సి అధికారులతో పాటు ఐటి హబ్‌లో ట్రాఫిక్ ప్రవాహాన్ని మెరుగుపరిచే లక్ష్యంతో తమ కార్యక్రమాలను వివరించారు. పెరుగుతున్న ట్రాఫిక్ సవాళ్లను పరిష్కరించడానికి చట్టాన్ని అమలు చేసే ఏజెన్సీలు మరియు కార్పొరేట్ సంస్థల మధ్య సహకార ప్రయత్నాల ప్రాముఖ్యతను వారు నొక్కిచెప్పారు.సమావేశంలో చర్చించిన ముఖ్య అంశాలు.1. అస్థిరమైన పని సమయాలు తమ ఉద్యోగుల కోసం అస్థిరమైన పని సమయాలను అమలు చేయడాన్ని పరిగణించాలని ట్రాఫిక్ పోలీసులు కంపెనీలను కోరారు.రద్దీ సమయాల్లో ట్రాఫిక్‌ను విస్తరించడం ద్వారా,రద్దీ సమయాల్లో రద్దీని గణనీయంగా తగ్గించవచ్చు.2.ట్రాఫిక్ మార్షల్‌ల విస్తరణ: ట్రాఫిక్ నిర్వహణను





మెరుగుపరచడానికి ఎస్సిఎస్సి 50 ట్రాఫిక్ మార్షల్స్‌ను అందించగా రహేజా మైండ్‌స్పేస్ అదనంగా 30 ట్రాఫిక్ మార్షల్స్‌ను అందించింది.ఈ శిక్షణ పొందిన సిబ్బంది ట్రాఫిక్ ప్రవాహాన్ని క్రమబద్ధీకరించడంలో ఐటీ క్యాంపస్‌లలో సులభతరమైన కదలికను నిర్ధారించడంలో సహాయం చేస్తారు.3.కార్ పూలింగ్: ట్రాఫిక్ రద్దీని తగ్గించడానికి, కార్బన్ ఉద్గారాలను తగ్గించడానికి స్థిరమైన ప్రయాణ పద్ధతులను ప్రోత్సహించడానికి కార్ పూలింగ్ యొక్క ప్రాముఖ్యతను నొక్కి చెప్పారు.4.కేంద్రీకృత రవాణా వ్యవస్థ: ప్రజా రవాణాను క్రమబద్ధీకరించడానికి,సామర్థ్యాన్ని మెరుగుపరచడానికి మరియు వివిధ ప్రాంతాలలో కనెక్టివిటీని మెరుగుపరచడానికి కేంద్రీకృత రవాణా వ్యవస్థను అమలు చేయడం గురించి చర్చించారు.5.క్రైసిస్ మేనేజ్‌మెంట్ డ్రిల్,ఎమర్జెన్సీ సమయంలో సంసిద్ధత మరియు సమర్థవంతమైన ప్రతిస్పందనను నిర్ధారించడానికి రెగ్యులర్ క్రైసిస్ మేనేజ్‌మెంట్ డ్రిల్‌ల అవసరాన్ని హైలైట్ చేసింది.సైబరాబాద్ ట్రాఫిక్ పోలీస్,ఎస్సిఎస్సి, ఐటి/ఐటిఇఎస్, కంపెనీల మధ్య సహకార ప్రయత్నాలు ఐటి కారిడార్‌లో మరింత సమర్థవంతమైన స్థిరమైన ట్రాఫిక్ వ్యవస్థను రూపొందించడం లక్ష్యంగా పెట్టుకున్నాయి. ఈ వ్యూహాలను అమలు చేయడం ద్వారా,ఉద్యోగులు మరియు నివాసితుల కోసం మొత్తం ప్రయాణ అనుభవాన్ని మెరుగుపరచడం లక్ష్యం.

# ఉత్సాహ భరితంగా 10వ అంతర్జాతీయ యోగ దినోత్సవం

**తొలి అక్షరం/తిరుమలాయపాలెం,జూన్21:** ఆరోగ్యానికి చిరునామా యోగ అని ప్రతి ఒక్కరు యోగ తప్పనిసరిగా చేసి ఆరోగ్యంగా జివించాలని 10వ అంతర్జాతీయ యోగ దినోత్సవం సందర్భంగా పిండిప్రోలు ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ ఎస్ శ్రీనివాసరావు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఇన్చార్జి హెచ్ఎం ఎంబిన్ జ్యోతి ఆర్ట్ఆఫ్ లివింగ్ ఖమ్మం వారి ఆధ్వర్యంలో విద్యార్థులకు సమాజానికి శుభాకాంక్షలు తెలిపారు.శుక్రవారం పిండిప్రోలు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆధ్వర్యంలో యోగ దినోత్సవం ఉత్సాహ భరితంగా కొనసాగింది.అంతర్జాతీయ యోగ దినోత్సవం ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...అంతర్జాతీయ యోగా దినోత్సవం ప్రాచీన భారతదేశం నుండి ప్రపంచ సాధన వరకు యోగా యొక్క ప్రాముఖ్యతను తెలియజేస్తుందన్నారు. ఆరోగ్యపరంగా యోగ యొక్క విశిష్టతను గుర్తించిన ఐక్యరాజ్యసమితి 2014లో జూన్ 21వ తేదీని అంతర్జాతీయ యోగా దినోత్సవంగా ప్రకటించిందని.ఆరోగ్యం శ్రేయస్సు కోసం యోగా ప్రయోజనాలను నొక్కి చెబుతూ ప్రధాని నరేంద్ర మోదీ ఈ ఆలోచనను ప్రతిపాదించడం జరిగిందన్నారు. యోగా భారతదేశంలో 5,000 సంవత్సరాల క్రితం ఉద్భవించిందని.ఇది శారీరక భంగిమలు,శ్వాస వ్యాయామాలు ధ్యానాన్ని మిళితం చేస్తుందని. ఋగ్వేదం వంటి ప్రాచీన గ్రంథాలు యోగాభ్యాసాలను ప్రస్తావించాయని.శతాబ్దాలుగా,ఇది వివిధ సంప్రదాయాలు ఆలోచనల ద్వారా పుట్టుకొచ్చి అభివృద్ధి చెందిందని తెలిపారు.20వ శతాబ్దంలో, యోగా ప్రపంచవ్యాప్తంగా ప్రజాదరణ పొంది స్వామి వివేకానంద బికెఎస్ అయ్యంగార్ వంటి ప్రభావవంతమైన వ్యక్తులు యోగాను పశ్చిమ దేశాలకు వ్యాప్తి చేయడంలో కీలక పాత్ర పోషించారని కొనియాడారు.నేడు,లక్షలాది





మంది యోగాను దాని శారీరక, మానసిక ఆధ్యాత్మిక ప్రయోజనాల కోసం అభ్యసిస్తున్నారని అన్నారు.యోగా అనేక ఆరోగ్య ప్రయోజనాలను అందిస్తుందని.ఇది వశ్యత,బలం మరియు సమతుల్యతను మెరుగుపరుస్తుందని. రోజూవారీ పని ఒత్తిడి,ఆందోళన నిరాశకు మానసిక ఒత్తిళ్లకు మంచి ఔషధంగా యోగా పనిచేస్తుందని. గుండె ఆరోగ్యంగా పనిచేసేందుకు, దీర్ఘకాలిక నొప్పులనుంచి విముక్తి పొందేందుకు,యోగా ఒక చక్కటి సాధనంగా పనిచేస్తుందని వైద్య అధ్యయనాలు వెల్లడిస్తున్నాయని తెలియజేశారు.ఆధునిక యోగా వివిధ జీవన విధానాలకు అనుగుణంగా మారిందని. హఠ, విన్యాస మరియు అష్టాంగ వంటి విభిన్న శైలులు ఉన్నాయని.యోగా స్టూడియోలు మరియు ఆన్‌లైన్ తరగతులు అన్ని వయసుల వారికి మరియు ఫిట్‌నెస్ స్థాయిలకు నేడు అందుబాటులో ఉంటున్నాయని తెలిపారు.అంతర్జాతీయ యోగా దినోత్సవం ప్రపంచవ్యాప్తంగా జరిగే కార్యక్రమాల ద్వారా గుర్తించబడుతుందని.ప్రజలు కలిసి యోగా సాధన చేయడానికి పార్కులు, కమ్యూనిటీ సెంటర్లు మరియు బహిరంగ ప్రదేశాల్లో గుమిగూడుతారని.ఇలాంటి కార్యక్రమాలు ఐక్యత ఆరోగ్యకరమైన జీవనశైలిని ప్రోత్సహించడంతో పాటు సమాజం అంతా ఒక్కటే అనే సంకేతాలు పంపుతాయని.ప్రాచీన భారతదేశం నుంచి ఒక సంప్రదాయంగా వస్తున్న యోగా ఇప్పుడు ప్రపంచ నలుమూలలకు వ్యాపించిందని.పాశ్చాత్య దేశాల్లో యోగాను రెగ్యులర్ ప్రాక్టీస్‌గా చేస్తుంటారని.ఎక్కువ మంది ప్రజలు యోగాను స్వీకరిస్తున్నందున,దాని ప్రయోజనాలు ప్రపంచవ్యాప్తంగా జీవితాలను సుసంపన్నం చేస్తూనే ఉన్నాయని తెలిపారు.యోగ ప్రతి ఒక్కరు విధిగా చేయాలని ప్రజలకు పిలుపునిచ్చారు. జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ ఎస్ శ్రీనివాసరావు,ఎంబిఎన్ జ్యోతి,టీ.కోటేశ్వరావు,పి నారాయణరావు,జి.కె చంద్రమౌళి,బి.రామయ్య తదితరులు పాల్గొన్నారు.

# మూడు తరాల ఉద్యమకారులకు ప్రేరణ ప్రొఫెసర్ జయశంకర్

**- మాజీ కార్పొరేటర్ సాయిబాబా**



తొలి అక్షరం/శేరిలింగంపల్లి,జూన్21: తెలంగాణ సిద్ధాంతకర్త,ఉద్యమ స్ఫూర్తి ప్రదాత ప్రొఫెసర్ జయశంకర్ వర్ధంతి సందర్భంగా శుక్రవారం గచ్చిబౌలి డివిజన్ ఖాజాగూడ బిఆర్ఎస్ పార్టీ కార్యాలయం నందు జయశంకర్ చిత్ర పటానికి గచ్చిబౌలి డివిజన్ మాజీ కార్పొరేటర్ కొమిరిశెట్టి సాయిబాబా పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు.ఈ కార్యక్రమంలో సతీష్ ముదిరాజ్,నారాయణ, రమేష్ గౌడ్,తాహెర్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా అంతర్జాతీయ యోగా దినోత్సవం







తొలి అక్షరం/పాపన్నపేట,జూన్21: అంతర్జాతీయ యోగా దినోత్స టీవీవం పురస్కరించుకొని మండల కేంద్రమైన పాపన్నపేట ఉన్నత పాఠశాలలో పాఠశాల ఫిజికల్ డైరెక్టర్ రమేష్, ప్రధానోపాధ్యాయులు మహేశ్వర్ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున యోగాసనాలు నిర్వహించారు.ఈ సందర్భంగా విద్యార్థులచేత రకరకాల యోగాసనాలు చేయించారు. అనంతరం యోగా వలన కలిగే లాభాల గురించి క్షుణ్ణంగా వివరించారు.యోగ వలన ఆరోగ్యం, తెలివితేటలు పెంచుకోవడం రోగాలకు దూరంగా ఉంటారని వివరించారు. పాఠశాల ఉపాధ్యాయులు వెంకటేష్, అంజాగౌడ్,మంగ నరసింహులు, చేన్నమ్మోల కిషన్, యాదయ్య, అనిల్, రియజ్, నింగప్ప,కృష్ణ,భట్టు నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# సమాచారం ఇవ్వని అధికారిపై కలెక్టర్‌కు ఫిర్యాదు

తొలి అక్షరం/చెన్నారావుపేట,జూన్21: చెన్నారావుపేట మండల కేంద్రంలోని రెవెన్యూ కార్యాలయంలో ఆర్టిఐ చట్టం కింద దరఖాస్తు ద్వారా సమాచారం అడిగిన ఇవ్వడం లేదని ఖాదర్పేట గ్రామానికి చెందిన కూస సుదర్శన్ కలెక్టర్ కు ఫిర్యాదు చేశారు.ఈ సంధ్భంగా మాట్లాడుతూ..తన తాతల కాలము నుండి వారసత్వంగా వచ్చిన భూమి విషయంలో పలు మార్లు సమాచార హక్కు చట్టం కింద దరఖాస్తు పెట్టిన కూడామా దగ్గర లేవు పోయిన ఎమ్మార్వో తీసుకెళ్లారంటూ సమాచారాన్ని ఇవ్వకుండా ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.బాధ్యులైన రెవెన్యూ అధికారుల పైన భూమి ఆక్రమ దారులపై చట్ట పరమైన తగు చర్యలు తీసుకొని తనకు న్యాయం చేయాలని శుక్రవారం వరంగల్ రూరల్ కలెక్టర్ కు ఫిర్యాదు చేయడం జరిగింది.



# ప్రైవేట్ విద్యాసంస్థల్లో ఫీజుల దోపిడీ'ని అరికట్టాలి

- పేద పిల్లలకు 25 శాతం సీట్లు కేటాయించాలని
- విద్య హక్కుల చట్టం సాధన సమితి కమిటీ సభ్యుడు
- జాటోత్ అనిల్ నాయక్



తొలి అక్షరం/రాష్ట్ర బ్యూరో(సాంబ),జూన్21: నెక్కొండ మండలంలోని ప్రైవేటు విద్యాసంస్థల్లో అధిక ఫీజుల పేరుతో తల్లిదండ్రుల నుంచి విచ్చలవిడిగా ఫీజులు వసూలు చేస్తున్న విద్యాసంస్థలపై,విద్యా శాఖ అధికారులు తక్షణమే చర్యలు తీసుకోని నిబంధనలకు విరుద్ధంగా నడుపుతున్న విద్యాసంస్థల గుర్తింపును రద్దు చేయాలని కోరుతున్నాం అని విద్య హక్కు చట్టం సాధన సమితి కమిటీ సభ్యుడు జాటోత్ అనిల్ నాయక్ అన్నారు.అలాగే విద్యా హక్కు చట్టం 2009 ని పకడ్బందీగా అమలు చేసి పేద, మధ్యతరగతి విద్యార్థులకు మెరుగైన విద్య అందేలా అధికారులు చర్యలు చేపట్టాలని,ప్రైవేట్ విద్యాసంస్థల్లో పేద పిల్లలకు 25 శాతం సీట్లు కేటాయించాలని డిమాండ్ చేస్తున్నాం.లేని పక్షంలో దశల వారీగా ఆందోళనలు ఉధృతం చేస్తామని హెచ్చరిస్తున్నాము అని తెలియజేశారు.

# ఇనుగుర్తి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో యోగ




తొలి అక్షరం/ఇనుగుర్తి,జూన్21:అంతర్జాతీయ యోగా దినోత్సవం పురస్కరించుకొని శుక్రవారం మండల కేంద్రం ఇనుగుర్తి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్యాధికారి డాక్టర్ సురేష్ ఆధ్వర్యంలో ఘనంగా యోగా నిర్వహించారు.గ్రామస్తులతో పాటు వైద్య సిబ్బందితో కలిసి ఆయన యోగ చేశారు.పలు ఆసనాలను ప్రదర్శిస్తూ తాను చేస్తూ చేయించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..మనసును ఏకం చేసే శక్తి యోగాకే ఉందని దీంతో మానసిక ప్రశాంతత చేకూరుతుందన్నారు. యోగా క్రమం తప్పకుండా ప్రతిరోజు చేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ కుమార్,రామమూర్తి, పింగిలి శ్రీను,కట్టయ్య, నాగన్న, చంద్రయ్య, సలీం రామ్,వెంకన్న,బిక్షం,హెచ్ఈఓ బిక్షపతి,స్టాఫ్ నర్స్ సంధ్య,ఏఎన్ఎం లు కవిత,అల్లిక,ఎల్టి వెంకన్న,ఆశాలు శ్రీలత,ఆశ,రాధ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా మండల పరిషత్‌లో ఇంటర్నేషనల్ యోగా



తొలి అక్షరం/చెన్నారావుపేట,జూన్21: చెన్నారావుపేట మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో ఇంటర్నేషనల్ యోగ డే సందర్భంగా యోగ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగం గా ఎంపీడీవో గోవిందరాజులు, ఎంపీఓ రాజు,సూపర్డెంట్, దయాకర్.కార్యాలయ సిబ్బంది,ఈజీఎస్ పిఓ అరుణ,టెక్నికల్ అసిస్టెంట్ సింగ్,ఫిల్డ్ అసిస్టెంట్ తిరుపతి,మోహన్ సిబ్బంది, సోషల్ ఆడిట్ తదితరులు పాల్గొన్నారు.

# నూతన టీ,టిఫిన్ సెంటర్‌ను ప్రారంభించిన ఈదునూరి యాకయ్య

తొలి అక్షరం/రాష్ట్ర బ్యూరో(సాంబ),జూన్21: నెక్కొండ మండల కేంద్రంలోని బస్ స్టేషన్ షాపింగ్ కాంప్లెక్స్ లో ప్రో గద్దల భార్గవ్ నూతన టీ పాయింట్, టిఫిన్ సెంటర్ ను ఎంఆర్పిఎస్(టీఎస్)రాష్ట్ర కోర్ కమిటీ మెంబర్ వరంగల్ ఉమ్మడి జిల్లా ఇన్చార్జి ఈదునూరి యాకయ్య ప్రారంభించడం జరిగింది. ముఖ్య అతిథులుగా ప్రముఖ న్యాయవాది బండి శివ కుమార్ ఆంధ్రజ్యోతి సీనియర్ రిపోర్టర్ గిరగాని శ్రీనివాస్,ఏఐటియుసి జిల్లా అధ్యక్షులు సిపిఐ మండల కార్యదర్శి కందిక చెన్నకేశవులు, వ్యాపార వేత్తలు, అందేనారాయణ,తాళ్లూరి వెంకటేశ్వర్లు,గంద్రకోటి నరేందర్, ఈదునూరి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



# కేంద్ర మంత్రి,పార్లమెంట్ సభ్యులని కలిసిన రాణా ప్రతాప్ రెడ్డి



తొలి అక్షరం/చెన్నారావుపేట(నర్సంపేట),జూన్21:హైదారాబాద్ భారతీ య జనతా పార్టీ కార్యాలయంలో జరిగిన తెలంగాణ అభినందన సభలో పాల్గొని కేంద్ర బొగ్గు,గనుల శాఖ మంత్రిగా నియమితులైన కిషన్ రెడ్డి నికేంద్ర హెూంశాఖ సహాయ మంత్రిగా నియమితులైన బండి సంజయ్ కుమార్‌ని మల్కాజ్ గిరి పార్లమెంట్ సభ్యులు ఈటల రాజేందర్ ని,మెదక్ పార్లమెంటు సభ్యులు రఘునందన్ రావును మర్యాదపూర్వకంగా వరంగల్ జిల్లా బీజేపీ నాయకులు డా.గోగుల రాణా ప్రతాప్ రెడ్డి కలిసి శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో మహబూ బాబాద్ పార్లమెంట్ కో కన్వీనర్ కట్ల రామచంద్ర రెడ్డి,ఖానాపురం మండల అధ్యక్షులు ఆబోత్ రాజు యాదవ్,నల్లబెల్లి మండల అధ్యక్షులు బొద్దిరెడ్డి ప్రతాప్ రెడ్డి,నర్సంపేట మండల అధ్యక్షులు గంగిడి మహేందర్ రెడ్డి,పట్టణ కౌన్సిలర్స్ జుర్రు రాజు యాదవ్,మహ్మదాపురం పిఏసిఎస్ చైర్మన్ పాలడుగుల జీవన్,నర్సంపేట పట్టణ ప్రధాన కార్యదర్శి గూడూరు సందీప్,నర్సంపేట పట్టణ ఇంచార్జీ రాధా కృష్ణ, చెన్నారావుపేట మండల నాయకులు ఎర్ర రాజు,దుంకదువ్వ రంజిత్,నెక్కొండ మండల నాయకులు సురేష్, అశోక్,నర్సంపేట పట్టణ నాయకులు బాణోత్ రాజేందర్, నర్సంపేట పట్టణ బిజె వై ఎమ్బిజెవై ఎం ఇంచార్జీ కొంకీసా విఘ్నేష్,సోషల్ మీడియా కన్వీనర్ సప్తగిరి తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా పల్లకి సేవ





తొలి అక్షరం/పాపన్నపేట,జూన్21: పవిత్ర పుణ్యక్షేత్రమైన ఏడుపాయల వన దుర్గ మాత సన్నిధిలో పౌర్ణమిని పురస్కరించుకొని శుక్రవారం రాత్రి పల్లకి సేవ నిర్వహించారు.ఈ సందర్భంగా ఆలయంలో అమ్మవారి ఉత్సవ విగ్రహానికి ప్రత్యేక పూజలు చేసి పల్లకిలో ఊరేగించారు. పెద్ద ఎత్తున భక్తులతో పాటు ఆలయ చైర్మన్ బలగౌడ్,ఇఓ వినోద్ రెడ్డి,పాలకవర్గ సభ్యులు ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

## ఏనుగల్లు గ్రామంలో యోగా దినోత్సవం



**తొలి అక్షరం/పర్వతగిరి,జూన్21:** పర్వతగిరి మడలం ఏనుగల్లు గ్రామంలో యోగా దినోత్సవం సందర్భంగా బయోడైవర్సిటీ జీవవైవిధ్య యాజమాన్య కమిటీ జిల్లా కోఆర్డినేటర్ అన్నమనేని లక్ష్మి ఆధ్వర్యంలో హైస్కూల్లో యోగ చేయించడం జరిగింది.ఈ కార్యక్రమంలో బయోడైవర్సిటీ కమిటీ సభ్యులు హై స్కూల్ స్టాప్ హెచ్ఎం లింగారెడ్డి టీచర్స్ రాములు,రజిత,టీచర్స్,పిల్లలు పాల్గొన్నారు. అలాగే గ్రామపంచాయతీ స్పెషల్ ఆఫీసర్ ఏఓ ప్రశాంత్ గారు మరియు ఎంపీటీసీ కోల మల్లయ్య ఆధ్వర్యంలో అమృత్ సర్ ఓవర్ నల్ల కుంట వద్ద యోగ ఆసనాలు వేయడం జరిగింది. పంచాయతీ సెక్రెటరీ యాకూబ్, ఉపాధి హామీ ఈసీ సతీష్ రావు,నర్సింగ్ తుర్రి కుమారి, గాలి రవి,ఆశ వర్కర్లు,అంగన్వాడీ టీచర్స్, గ్రామపంచాయతీ సిబ్బంది,గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## పార్థ దేహాలకు పూలమాల వేసి నివాళులర్పించినా పిన్నింటి అనిల్ రావు



**తొలి అక్షరం/పర్వతగిరి,జూన్21:** పర్వతగిరి మండల కేంద్రానికి చెందిన ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు జిల్లా ధర్మయ్య తండ్రి జిల్లా రాములు మరియు దేవిలాల్ తాండకు చెందిన గుగులోత్ ఈర్య అనారోగ్యంతో మృతిచెందగా వారి పార్థ దేహానికి పూలమాల వేసి నివాళులు అర్పించి వారి కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సానుభూతి తెలియజేసి ఆర్థిక సాయం అందించిన జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు పిన్నింటి అనిల్ రావు,మండల పార్టీ అధ్యక్షులు జాటోత్ శ్రీనివాస్ నాయక్,యూత్ కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులు కందికట్ల అనిల్,ప్యాక్స్ డైరెక్టర్ జుల్లపెల్లి గంగాధర్ రావు,ఏఎంసి మాజీ డైరెక్టర్ పిన్నింటి సునీల్ రావు,మాజీ ఉప సర్పంచ్ రంగు జనార్ధన్,వర్ధినేని సతీష్ రావు,కంటెం సుధాకర్, చిన్నపెల్లినిరంజన్,జంగా మల్లేశం,పోకల శంకర్,భాస్కర్,ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## భద్రయ్య కుటుంబాన్ని పరామర్శించిన బ్లాక్ కాంగ్రెస్స్ అద్యక్షులు ఎదళ్ళ



**తొలి అక్షరం/నెల్లికుదురు,జూన్21:** మెర్గు భద్రయ్య కుటుంబాన్ని జిల్లా బ్లాక్ కాంగ్రెస్స్ అద్యక్షులు ఎదల్ల యాదవ రెడ్డి పరామర్శించారు. శుక్రవారం నెల్లికుదురు మండల పోలీస్ స్టేషన్ నందు కానిస్టేబుల్ గా విధులు నిర్వహిస్తున్న మెరుగు ప్రవీణ్ కుమార్ గౌడ్ తండ్రి మెరుగు భద్రయ్య అనారోగ్యంతో మరణించగా ఆయన చిత్ర పటానికి పూలమాలవేసి, వారి స్వగృహం తొర్రూర్ మండలం గుర్తూరు నందు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులుఎదల్లయాదవరెడ్డి పరామర్శించి ఓదార్చారు. ఈ కార్యక్రమంలో వారి వెంట మట్ట సురేష్ రెడ్డి , కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## వసతులు బాగున్నాయి

**-తెలంగాణ రాష్ట్ర క్రీడా ప్రాధికార సంస్థ డిప్యూటీ డైరెక్టర్ చంద్రారెడ్డి**

**తొలి అక్షరం/రాష్ట్ర ప్రతినిధి(సైదులు),జూన్21:** హన్మకొండ జిల్లా పరిధిలోని జె ఎన్ ఎస్ లో క్రీడా పరికరాలు వసతులు బాగున్నాయని తెలంగాణ రాష్ట్ర క్రీడా ప్రాధికార సంస్థ డిప్యూటీ డైరెక్టర్ చంద్రారెడ్డి అభినందించారు.శుక్రవారం జిల్లా క్రీడా ప్రాధికార సంస్థ హనుమకొండ ను సందర్శించారు. హన్మకొండ డివై ఎస్ ఓ గుగులోత్ అశోక్ కుమార్ తో కలిసి అన్ని విభాగాల క్రీడల కోచ్ లతో సమావేశమై సిబ్బందికి దిశానిర్దేశం చేశారు.శిక్షణ ఏర్పాట్ల పై,స్పోర్ట్స్ హాస్టల్,క్రీడలకు సంబంధించి విద్యార్థుల హాజరు శాతం,అవార్డులు, జాతీయ క్రీడల్లో ఎంత మంది ఉన్నారు.రీజనల్ స్పోర్ట్స్ హాస్టల్ కోచ్ లతో సమావేశం నిర్వహించి స్పోర్ట్స్ డెవలప్మెంట్ గురించి చర్చించి పర్ఫామెన్స్ అడిగి తెలుసుకున్నారు. బాలసముద్రంలోని స్విమ్మింగ్ పూల్ ని సందర్శించి హర్షం వ్యక్తం చేశారు.



## మోడల్ స్కూల్ టేక్మాల్‌లో ఘనంగా పదవ అంతర్జాతీయ యోగా



**తొలి అక్షరం/రాష్ట్ర బ్యూరో(సాంబ), జూన్21:** భారతదేశ సంస్కృతి ప్రకారం ఒకప్పుడు మునులు ఋషులు యోగాను సాధన చేసేవారు ప్రధానమంత్రి నరేంద్ర మోడీ జూన్ 21వ తేదీని ప్రపంచ యోగా దినోత్సవం జరుపుకు నేటట్టు మన భారతదేశ సంస్కృతిని ప్రపంచవ్యాప్తంగా యోగాను జరుపుకునే విధంగా ప్రపంచ యోగాడేగా గుర్తింపు తెచ్చారు జూన్ 21వ తేదీన శుక్రవారం పదవ అంతర్జాతీయ యోగా దినోత్సవం జరుపుకుంటున్నారు.ఈ సందర్భంగా టేక్మాల్ మండల కేంద్రంలోని వెలసినటువంటి తెలంగాణ ఆదర్శ పాఠశాల లో యోగా దినోత్సవం పురస్కరించుకొని దాదాపుగా 750 మంది విద్యార్థులతో యోగాసనాలు చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ కరుణాకర్ రెడ్డి, ఫిజికల్ డైరెక్టర్ గజేంద్రుల నర్సింలు,విజయకుమార్, జానకిరామ్, శ్రీధర్,అశోక్, మోహన్,శ్రీనివాస్ చారి, నాగేందర్, నాగరాజు, అశోక్, దీపిక,లీలా, అరుణకుమారి, రమేష్,షాకీర్,రమేష్,అన్వేష్, చంద్రకళ, కృష్ణవేణి,మహేశ్వరి,సంధ్య తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులతో చెలగాటమా...?

**- నిట్ పేపర్ లీకేజి సందర్భంగా ఆగ్రహించిన యూత్ కాంగ్రెస్**



**తొలి అక్షరం/నెల్లికుదురు,జూన్21:** నిట్ పేపర్ లీకేజీ వ్యవహారంపై కేంద్రం విద్యార్థులపై చెలగాటం ఆడుతున్నారని ఎన్ఎస్ఈఐ విద్యార్థి సంఘాలు అగ్రహించారు.శుక్రవారం నెల్లికుదురు మండల కేంద్రంలో యూత్ కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షులు శివసేన రెడ్డి పిలుపుమేరకు జిల్లా యూత్ అధ్యక్షులు కంకర అప్ప రెడ్డి ఆదేశాలనుసారంగా శాసనసభ్యులు డాక్టర్ ముఖ్య మురళి నాయక్ ఆదేశాల మేరకు జిల్లా యూత్ నాయకులు అంబేద్కర్ విగ్రహం వద్ద నరేంద్ర మోడీ దిష్టిబొమ్మను దహనం చేశారు.దిష్టిబొమ్మ దహనం అనంతరం జిల్లా యూత్ నాయకులు మాట్లాడుతూ.దేశవ్యాప్తంగా నిట్ ద్వారా జరిగిన నీట్ ఎగ్జాంలో అవకతవకల వల్ల 23 లక్షల మంది విద్యార్థులు నష్టపోవడం జరిగింది.అయినా కూడా మోడీ పట్టించుకోకపోవడం విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ ఈ నీడ్స్ క్యాంపై మాట్లాడకపోవడం వలన దేశవ్యాప్తంగా ఎంతో మంది విద్యార్థులు బలవుతున్నారు.బిజెపి కేంద్ర ప్రభుత్వం ఇదేమి పట్టనట్టుగా ప్రాంతీయ పార్టీల అండతో వారి యొక్క కూటమి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసి విద్యార్థుల సమస్యలు గాలికి వదిలేశారు అని యూత్ నాయకులు ధ్వజమెత్తారు. ఈ కార్యక్రమంలో యూత్ నాయకులు భాస్కర్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## బోనాల కమిటీలో శివ సత్తులకు అవకాశం ఇవ్వాలి

**- మంత్రి కొండా సురేఖకు వినతి పత్రం అందజేసిన శివ సత్తుల కమిటీ**

**తొలి అక్షరం/రాష్ట్ర ప్రతినిధి(సైదులు),జూన్21:** తెలంగాణ రాష్ట్రం లో ఎంతో అంగరంగ జరిగే ఆషాడ బోనాల ఉత్సవ కమిటీలో తెలంగాణ శివసత్తుల సంక్షేమ సంఘం సభ్యులకు ప్రాతినిధ్యం కల్పించాలని కోరుతూ తెలంగాణ శివసత్తుల సంక్షేమ సంఘం ప్రెసిడెంట్ జోగిని కొలిపాక శ్యామల మంత్రి కొండా సురేఖ ను కలిసి వినతి పత్రం అందజేశారు.ఈ మేరకు జోగిని శ్యామల ఆధ్వర్యంలో సంఘం ప్రతినిధులు శుక్ర వారం మంత్రి కొండా సురేఖ ను సెక్రటేరియట్ లోని వారి కార్యాలయంలో కలిసి వినతిపత్రం అందజేసి, శాలువాతో సత్కరించి పుష్ప గుచ్చాం అందజేసారు. ఈ ఆషాడ బోనాల్లో ప్రజలు, శివసత్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా వైభవోపేతంగా బోనాల పండుగను నిర్వహించాలని, శివసత్తులకు ప్రత్యేక క్యూలైన్లను ఏర్పాటు చేయాలని, సుదీర్ఘ కాలంగా బోనాల పండుగ వైభవాన్ని ప్రపంచానికి చాటుతున్న తెలంగాణ శివసత్తుల సంక్షేమ సంఘానికి ప్రభుత్వ గుర్తింపునివ్వాలని వారు మంత్రి సురేఖను కోరారు. వారి విన్నపాలను ఓపికతో విన్న మంత్రి సురేఖ సానుకూలంగా స్పందించారు. మంత్రి సురేఖ మాట్లాడుతూ...శివసత్తులను ప్రజలు దైవాంశంగా భావిస్తారని అన్నారు.తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలను ప్రతిబింబించే బోనాల పండుగలో శివసత్తులకు ప్రత్యేక స్థానమున్నదని తెలిపారు. లక్షలాదిగా భక్తులు హాజరయ్యే బోనాల ఉత్సావాలను భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా వైభవోపేతంగా నిర్వహించేందుకు సంఘంవినతులకుకార్యరూపంఇచ్చేందుకు శాయశక్తులా కృషి చేస్తామని మంత్రి సురేఖ వెల్లడించారు.



## అనుమానాస్పద స్థితిలో వ్యక్తి మృతి



**తొలి అక్షరం/పాపన్నపేట,జూన్21:** అనుమానాస్పద స్థితిలో చికిత్స పొందుతూ ఓ వ్యక్తి మృతి చెందిన సంఘటన మండలంలో చోటు చేసుకుంది.ఏఎస్ఐ సంగన్న తెలిపిన వివరాలు... టేక్మాల్ మండలం వెంకటాపూర్ గ్రామానికి చెందిన ఉప్పరి మల్లయ్య (67) మేస్త్రీగా పని చేస్తున్నాడు.ఈనెల 19న సాయంత్రం సమయంలో బయటకు వెళ్తున్నానని చెప్పి ఇంటి నుండి వెళ్ళాడు. రాత్రి అయినా ఇంటికి తిరిగి రాలేదు.మరుసటి రోజు ఉదయం మిన్పూర్ శివారులో కల్వర్టు వద్ద మల్లయ్య పడి ఉన్నాడని అటుగా వెళ్లిన స్థానికులు గమనించి కుటుంబీకులకు సమాచారం అందించారు.దీంతో కుటుంబీకులు అక్కడికి చేరుకుని చికిత్స కోసం మెదక్ జిల్లా ఆసుపత్రికి తరలించారు.అక్కడ చికిత్స పొందుతూ గురువారం మృతి చెందాడు. కుటుంబీకులకు అనుమానం వచ్చి గ్రామంలో విచారించగా అదే మండలం సంగ్యాతండాకు చెందిన ఓ వ్యక్తితో 19న సాయంత్రం వెంకటాపూర్ డంపింగ్ యార్డు వద్ద మద్యం సేవించారు.అనంతరం ఇద్దరు కలిసి పాపన్నపేటకు వచ్చి మళ్ళీ మద్యం సేవించినట్లు తెలిసింది.మల్లయ్య మృతిపై అనుమానం ఉన్నట్లు భార్య వీరమ్మ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఏఎస్సై పేర్కొన్నారు.


## విత్తన దుకాణాల తనిఖీ



**తొలి అక్షరం/పాపన్నపేట,జూన్21:** పాపన్నపేట్ మండలంలో శుక్రవారం విత్తన ఎరువుల దుకాణాలను వ్యవసాయ అధికారి నాగం కృష్ణ తనిఖీ చేయడం జరిగింది.వారు డీలర్లకు కొన్ని సూచనలు కూడా ఇవ్వడం జరిగింది.ఈసూచనల్లో భాగంగా విత్తనాలు ఎవరెవరికి ఇస్తున్నారో వారి యొక్క రైతుల వివరాలు తప్పనిసరిగా నమోదు చేయాలి.అదేవిధంగా ఎరువులను ఎవరికైతే రైతులకు ఇచ్చారో ఆ రైతుల వివరాలతో ఈపాస్ లో ఎప్పటికప్పుడు అప్డేట్ చేయాలన్నారు.అలాగే ప్రతి డీలర్లు విత్తన ఇన్వైస్ విత్తన కొనుగోలు రైతుల రిజిస్టరు స్టాక్ రిజిస్టర్లు ఎప్పటికప్పుడు అప్డేట్ చేయాలి స్టాక్ బోర్డులో వివరాలు ప్రతిరోజు నమోదు చేయాలి అలాగే నకిలీ విత్తనాలు అమ్మినచో చట్టరీత్యా తగు చర్యలు తీసుకోబడును అని డీలర్లకు సూచించడం జరిగింది.

## ఎస్సై వెంకన్న ఆధ్వర్యంలో వాహన డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీ

**తొలి అక్షరం/పర్వతగిరి,జూన్21:** పర్వతగిరి మండల కేంద్రంలో ఎస్సై వెంకన్న ఆధ్వర్యంలో విస్తృత వాహన తనిఖీ,డ్రంక్ అండ్ డ్రైవ్ నిర్వహించారు.మద్యం తాగి వాహనాలు నడపడం వల్ల అనేక ప్రమాదాలు జరుగుతున్నాయని ఎస్సై పేర్కొన్నారు.మద్యం తాగి వాహనాలు నడపడంతో ప్రమాదాల బారిన పడితే కుటుంబానికి తీరని నష్టం జరుగుతుందని వాహనదారులకు తెలిపారు.పత్రాలు లేని వాహనాలు నడిపితే కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు. తనిఖీలో కానిస్టేబుల్ నరేష్ తదితరులున్నారు.



## నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

**తొలి అక్షరం/జడ్చర్ల టౌన్,జూన్21:** జడ్చర్ల మున్సిపాలిటీ పరిధిలోని బాదేపల్లి లో 33/11 కేవి విద్యుత్ ఉప కేంద్రాం పరిధిలో 11 కేవి లైన్ పై చెట్లను నరికివేత లో భాగంగా నేడు బాదేపల్లి లోని పలు ప్రాంతాల్లో విద్యుత్ సరఫరాను నిలిపివేస్తున్నట్లు అసిస్టెంట్ డివిజనల్ ఇంజనీర్ వి.శ్రీనివాసులు, అసిస్టెంట్ ఇంజనీర్ కిరణ్ కుమార్ తెలిపారు.ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటిగంట వరకు సిగ్నల్ గడ్డ11 కేవీ ఫీడర్ లోని నేతాజీ రోడ్డు,గౌరీ శంకర్ కాలనీ,సిగ్నల్ గడ్డ,దేవి టాకిస్ రోడ్డు, సరస్వతి నగర్, వేంకటేశ్వర కాలనీ అదే విధంగా మధ్యాహ్నం 2 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు నిమ్మబావి గడ్డ, ఫీరోజ్ నగర్, ఎర్ర సత్యం కాలనీ,మార్కెట్ యార్డు,ఎస్,వి,పి నగర్, వంశీ హాస్పిటల్ ఏరియా మొదలైన ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా అంతరాలయం ఉంటుందని ప్రజలు సహకరించాలని కోరారు.

## శ్మశాన వాటికకు స్థలం కేటాయించండి ఎమ్మెల్యేను కోరిన పాస్టర్లు

### - ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డిని సన్మానించిన పాస్టర్లు

**తొలి అక్షరం/జడ్చర్ల టౌన్,జూన్21:** క్రైస్తవుల అభివృద్ధి కి ప్రభుత్వం కట్టుబడి ఉందని ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి అన్నారు.జడ్చర్ల బేతని ఎంబి. చర్చి పాస్టర్ కౌన్సిలింగ్ పెద్దల ఆధ్వర్యంలో జడ్చర్ల ఎమ్మెల్యే జనంపల్లి అనిరుద్ రెడ్డి ని ఘనంగా సన్మానించడం జరిగింది.పాస్టర్ రెవరెండ్ కే విలియం బూతు ఎమ్మెల్యే కొరకు ప్రభుత్వం గూర్చి ప్రజలందరి కొరకు ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించి ఆశీర్వదించారు. ఈ సందర్భంగా క్రైస్తవుల స్మశానవాటిక స్థలం కేటాయించాలని కోరుతూ ఎమ్మెల్యే కు క్రైస్తవ మత పెద్దలు వినతి పత్రంను అందజేశారు.ఎమ్మెల్యే సానుకులంగా స్పందించారు.త్వరగా శ్మశాన వాటికకు స్థలం కేటాయించేందుకు చర్యలు తీసుకుంటామని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో చర్చి అధ్యక్షులు జి.సి.పిలమోను కోశాధికారి విద్యాసాగర్, కౌన్సిలింగ్ సభ్యులు జిజె. డానియల్,జిడి.బెంజిమెన్,మైకల్,మనోహర్,వై.జోసఫ్, దేవదానం,లాజరస్ జాన్,తిమోతి,ఎబినేజర్, పిలలోకు లూథర్,ఐజాక్ అమృత్ రాజ్,మాజీ ఎంపీపీ జిడి నిత్యానందం,మాజీ వార్డు సభ్యులు,మాజీ మూడ డైరెక్టర్ వై జి ప్రీతం,సలమోన్,సన్నీ,నతానియల్, రూబెన్ తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా అంతర్జాతీయ యోగ దినోత్సవం

### - మనిషికి యోగ అవసరం శ్రీ చిన జీయర్ స్వామి పిలుపు





**తొలి అక్షరం/రాష్ట్ర ప్రతినిధి(సైదులు),జూన్21:** సికెఎం కళాశాల దేశాయ్ పేట రోడ్ వరంగల్ వేదికగా అంతర్జాతీయ యోగ దినోత్సవం ఉమ్మడి వరంగల్ జిల్లా వికాస తరంగిని అధ్యక్షులు బి.రాధాకృష్ణ నేత్రత్వంలో ఈనెల 21 శుక్రవారం అంతర్జాతీయ యోగ దినోత్సవం 10వేల మంది విద్యార్థులచే ఘనంగా జరిగింది.ఈ వేడుకలకు విశిష్ట అతిథిగా పరమహంస పరివ్రాజకాచార్యులు పద్మవిభూషణ్ బిరుద్దాన్కితులు శ్రీశ్రీశ్రీ చిన శ్రీమన్నారాయణ జీయర్ స్వామి హైదరాబాద్ ముచ్చిన్ తల వారి పర్యవేక్షణలో యోగ పై ఊపన్యాసం,సూర్యనమస్కారములు, ప్రణాయామము పాల్గొన్న వారిచే చేయించారు.మన నిత్య దిన చర్యలో ఒక కారు గాని సైకిల్ గాని బైక్ తూ దుస్తూ శుభ్రంగా ఆయిల్ మారుస్తూ ఉంచుతాం లేదంటే ఎక్కడ వాహనం ఆగేది చెప్పలేం.మనం వేసుకున్న బట్టలు ఉతికి మళ్ళీ దరిస్తాం.కానీ వాటికి జీవం లేదు.మనకు జీవం ఉంది.కనుక ఆసనాలు అనే పేరుతో యోగ అనే ది



చెయ్యాలి వామ్ అప్ అనేది మన శరీరానికి అవసరం ఈరోజు రోజుల్లో తిండి ఆహారం అధికం అవుతుంది.ఆరోగ్యం పట్ల శ్రద్ధ లేదు, కవునా క్రమం తప్పకుండా వాకింగ్ యోగా ఆసనలు, మిత ఆహారం తీసుకుని ఆరోగ్యంగా ఉండాలని చెప్పారు అనంతరం దాతలకు శాలువాతో పాల్గొన్న వారికీ సన్మానించారు.చివరగా మంగళషానాలు అందరికి చెప్పి ప్రార్ధన తో ముగించారు.చివరగా తీర్ధ ఘోష్టి తో కార్యక్రమం సుసంపన్నం ఐనది.వేడుకలకు నర్సంపేట వికాస తరంగిని కార్యకర్తలు సేవలో 30 మంది పాల్గొన్నారు.విటి బాధ్యులు అధ్యక్షులు ఎం.వి కృష్ణ రావు,చీప్ కో ఆర్డినేటర్,న్యాయవాది రంగనాధ స్వామి,మహిళా కార్యకర్తలు మెరుగుజు,రేణుక, హరిత,జ్యోతి,కల్పన,స్వరూప,జయంతి,రాజేశ్వర్ రావు,సుకన్య,కవిత,విజయ,దేవేందర్ రావు,వనిత, కొండా శ్రీదేవి,జయ,సత్యనారాయణస్వామి,మారాము పాల్గొన్నారు.


# ఇడ్లీ.. సాంబార్.. కామెడీగా ఉందా?



ఒకరికి నచ్చేలా కాకుండా తనకు నచ్చినట్లుగా బతికేస్తుంటుంది హీరోయిన్ శృతిహాసన్. నటిగానే కాకుండా సింగర్‌గానూ తన సత్తా చూపిస్తూ ఉంటుంది. అప్పుడప్పుడూ సోషల్‌మీడియాలో ఫ్యాన్స్‌తో చిట్‌చాట్ చేస్తుంటుంది.అలా తాజాగా మరోసారి అభిమానులతో మాటామంతీ నిర్వహించింది. ఈ క్రమంలో తనకు ఎదురైన ప్రశ్నపై అసహనం వ్యక్తం చేసింది.ట్రై చేయొద్దుసౌత్ ఇండియన్ యాసలో ఏదైనా చెప్పవా? అని ఓ నెటిజన్ అడగ్గా.. అందుకు శృతి ఇలా రియాక్ట్ అయింది. ఓకే.. ఈ రకమైన జాతివివక్షను నేను అస్సలు సహించను. మమ్మల్ని చూసి ఇడ్లీ, దోస, సాంబార్.. ఇలాంటి పేర్లతో పిలిస్తే మేము ఊరుకోలేము. మీరు మమ్మల్ని అనుకరించలేరు.. కాబట్టి మాలాగా ఉండాలని ట్రై చేయకండి.. ఎలా పడితే అలా పిలిస్తే దాన్ని కామెడీగా తీసుకోము. సౌత్ ఇండియన్ భాషలో ఏదైనా చెప్పమేని అడిగావు కదా.. నోరు మూసుకుని వెళ్లు అని తమిళంలో రాసుకొచ్చింది.ఇడ్లీ..వడ..కాగా ఆ మధ్య జామ్‌నగర్‌లో జరిగిన అనంత్ అంబానీ ప్రీవెడ్డింగ్ సెలబ్రేషన్స్‌లో షారూఖ్ ఖాన్.. రామ్‌చరణ్‌ను అందరిముందు ఇడ్లీ వడ అని పిలిచాడు. అలా పిలవడాన్ని చరణ్ మేకప్ ఆర్టిస్ట్ జెబా హాసన్ తీవ్రంగా తప్పు పట్టింది. అంత పెద్ద హీరోను పట్టుకుని స్నాక్స్ పేరుతో పిలుస్తారా? అని మండిపడింది. శృతి హాసన్ విషయానికి వస్తే సలార్ సినిమాతో సందడి చేసిన ఆమె ప్రస్తుతం డకాయిట్ మూవీలో అడివిశేష్‌తో కలిసి నటిస్తోంది.హీరో వంటమనిషికి రూ.2 లక్షలా.. తన వంట చూస్తే..!

## ఆడవాళ్ళని మగాళ్లు ఎందుకు క్యారెక్టర్ లేని వాళ్ళలా చూస్తారు : చాందిని చౌదరి

తెలుగు నటి చాందిని చౌదరి ఇండస్ట్రీలో ప్రస్తుతం ఫుల్ ఫామ్‌లో దూసుకుపోతుంది. కలర్ ఫోటోతో గుర్తింపు తెచ్చుకున్న ఈ భామ ఈ ఏడాది ఇప్పటికే మూడు సినిమాలలో నటించింది. ఇప్పటికే చాందిని నటించిన గామి సినిమా విడుదలై మంచి విజయం అందుకోగా రీసెంట్‌గా వచ్చిన యేవమ్, మ్యూజిక్ షాప్ మూర్తి సినిమాలు బాక్సాఫీస్ వద్ద మంచి కలెక్షన్లు సాధిస్తున్నాయి. ఇదిలావుంటే తాజాగా ఈ భామ ఇండస్ట్రీలో ఉన్న మగవాళ్లపై సంచలన పోస్ట్ పెట్టింది.నిజాయితీగా నా దగ్గర నుంచి ఒక ప్రశ్న, నేను చూసిన దాన్ని బట్టి అడుగుతున్నాను, చిత్ర పరిశ్రమలో పని చేసే ఆడవాళ్ళని మగవాళ్ళు ఎందుకు క్యారెక్టర్ లేని వాళ్ళ లాగా చూస్తారు. వాళ్ళు మాట్లాడే ప్రతి మాటలో కూడా ఆడవాళ్ళని తక్కువ చేసి మాట్లాడతారు. ఇది చాలా బాధ కలిగిస్తుంది ఎందుకంటే ఈ ఫీల్డ్‌లో చాలా కష్టపడి పని చేయాల్సి ఉంటుంది. ఇలాంటివి చూసినప్పుడు మనసు విరిగిపోతుందంటూ చాందిని ఎక్స్ వేదికగా రాసుకొచ్చింది. కాగా ఈ పోస్ట్ ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది.



# తమిళనాడు కల్తీ మద్యం ఘటనపై స్పందించిన నటుడు సూర్య

తమిళనాడు రాష్ట్రంలోని కళ్లకురిచి జిల్లాలో కల్తీ మద్యం కలకలం సృష్టించిన విషయం తెలిసిందే. కల్తీ మద్యం తాగి ఇప్పటివరకు 47 మంది ప్రాణాలు కోల్పోగా.. మరో 100 మంది ఆసుపత్రిపాలయ్యారు. ఇక అస్వస్థతకు గురైన వారు కళ్లకురిచి ప్రభుత్వ మెడికల్ కాలేజీలో చికిత్స తీసుకుంటున్నారు. అయితే ఈ ఘటనకు ప్రభుత్వ అధికారుల వైఫల్యంతో పాటు, పోలీసుల నిర్లక్ష్యమే కారణమని వివిధ రాజకీయ పార్టీల నేతలు, సామాజిక కార్యకర్తలు, నటీనటులు ఆరోపిస్తున్నారు.ఇప్పటికే ఈ ఘటనపై సినీ నటులు కమల్ హాసన్, విశాల్‌తో పాటు తమిళ దర్శకుడు పా. రంజిత్ ఎక్స్ వేదికగా స్పందించారు. కమల్ స్పందిస్తూ.. కల్తీ మద్యం వార్త తమిళనాడును దిగ్భ్రాంతికి గురిచేసింది. కల్తీ మద్యం వ్యాపారులపై తమిళనాడు ప్రభుత్వం ఉక్కుపాదం మోపాలి, తద్వారా తమిళనాడులో ఇలాంటి దుర్ఘటన మళ్లీ జరగకుండా చూడాలి అంటూ ఎక్స్ వేదికగా రాసుకోచ్చాడు. పా. రంజిత్ మాట్లాడుతూ.. కల్లకురిచ్చి మరణాలు తీవ్ర దిగ్భ్రాంతిని, బాధను కలిగించాయని, తమిళనాడు ప్రభుత్వం, పోలీసుల నిర్లక్ష్యమే ఈ దారుణానికి కారణమని విమర్శించారు. ఇదిలావుంటే తాజాగా ఈ ఘటనపై నటుడు సూర్య స్పందించారు.కల్లకురిచ్చి మరణాలు తీవ్ర దిగ్భ్రాంతికి గురిచేశాయి. తుఫానులు, వరదలు వంటి విపత్తుల సమయంలో కూడా జరగని విషాదం ఒక్క కల్తీ మద్యంతో జరిగింది. ఈ ఘటనలో వంద మందికి పైగా ఇంకా ఆసుపత్రిలో ఉండటం ఆందోళనకరం. ప్రభుత్వం సత్వరమే స్పందించి భాదితులకు అండగా ఉండాలి. గతేడాది విల్లుపురం జిల్లాలో కల్తీ మద్యం తాగి 22 మంది చనిపోయారు. అప్పుడు ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకుంటుందని హామీ ఇచ్చారు. కానీ ఆ ఘటన జరిగిన పక్క జిల్లాలోనే ఇప్పుడు 50కి పైగా ప్రాణాలు కోల్పోయారు. ఈ ఘటనపై ఇప్పటికైన ప్రభుత్వం స్పందించి కల్తీ మద్యం వ్యాపారులపై ఉక్కుపాదం మోపాలి అంటూ రాసుకోచ్చాడు.



## సుడిగాలి సుధీర్ చెమటలు పట్టించిన హామీదా.. దిమ్మతిరెగేలా శోభాశెట్టి పులిహోర!

సుడిగాలి సుధీర్ గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు. సుధీర్ ఉన్న చోట ఎంటర్ టైన్మెంట్ కు కొదువే లేదు. ప్రస్తుతం సుధీర్ ఒకపక్క సినిమాలు చేస్తూనే ఇంకోపక్క షోస్ తో బిజీగా ఉన్నాడు.సర్కార్ సీజన్ 4 కు సుధీర్ హోస్ట్ గా వ్యవహరిస్తున్న విషయం తెల్సిందే. మూడు సీజన్స్ కు ప్రదీప్ యాంకరింగ్ చేశాడు. అప్పుడు అసలు ఇలాంటి షో ఒకటి ఉందని చాలామందికి తెలియదు. కానీ, సుధీర్ వచ్చాక సీజన్ మొత్తం మారిపోయింది.ఆటగాడు మారాడు.. ఆట మారింది అన్న డైలాగ్ తోనే సుధీర్ మంచి హైప్ తెచ్చాడు. ఇక తన కామెడీ టైమింగ్ తో, పంచ్ లతో షో మొత్తాన్ని తన వైపుకు తిప్పేసుకుంటాడు. ఇప్పుడు సర్కార్ సీజన్ 4 లో కూడా అదే జరుగుతుంది. ఇప్పటివరకు 9 ఎపిసోడ్స్ ను ఎంతో విజయవంతంగా పూర్తి చేసుకున్న సర్కార్ షో.. తాజాగా పదో ఎపిసోడ్ తో ప్రేక్షకుల ముందుకు రానుంది. ఇందుకు సంబంధించిన ప్రోమో నెట్టింట వైరల్ గా మారింది. ఈసారి ఈ షోకు నలుగురు హాట్ బ్యూటీస్ వచ్చారు.

